క్లుప్తంగా

అరుణాచలానికి ప్రత్యేక బస్సు ప్రారంభం



బస్సును ప్రారంభిస్తున్న ఆర్టీసీ డీఎం శ్రీకాంత్

హిందూపురం: కార్తీక మాసం సందర్భంగా గురువారం హిందూపురం ఆర్టీసీ డిపో నుంచి అరుణాచలం యాత్రకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును డిపో మేనేజర్ శ్రీకాంత్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా హిందూపురం పరిసర ప్రాంత భక్తులకు అరుణచలం యాత్ర స్పెషల్ బస్సుల సదుపాయం కల్పిస్తున్నామన్నారు. అలాగే 17, 24వ తేదీల్లో కూడా అరుణాచలానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామన్నారు. టిక్కెట్ ఒకరికి రానుపోను చార్జీలు రూ.1,320గా నిర్ణయించామన్నారు. టికెట్ కావలసిన వారు 9440834715 నంబర్‌లో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ హంపన్న తదితరులు పాల్గొన్నారు.

ధ్వజస్తంభ ప్రతిష్టాపన



కలశాలను ఊరేగిస్తున్న మహిళలు

గుడిబండ: ఫళారం గ్రామంలోని శివాలయం ఆవరణలో గురువారం నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయంలో మహాగణపతి పూజ, ప్రాణప్రతిష్ఠ, బలిదానం, మహానివేదన నివేదనం, పూర్ణాహుతి, ప్రత్యేక హోమం తదితర పూజలను భక్తిశ్రద్ధలతో చేపట్టారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ న్యారేపతో చేసిన ధ్వజ స్తంభాన్ని ప్రతిష్టించారు. అనంతరం మహిళలు కలశాలను ఊరేగించారు. మేళతాళాలు, సన్నాయి వాయిద్యాల నడుమ ప్రదర్శించిన వీరభద్రుడి వీరగాసి నృత్యం ఆకట్టుకుంది. నూతన ధ్వజస్తంభాన్ని వివిధ రకాల పూలతో అలంకరించారు. అనంతరం అఖండ జ్యోతి వెలిగించారు. ఆలయ కమిటీ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

వైభవంగా అయ్యప్పస్వామి విగ్రహ ప్రతిష్ట



పూజల్లో పాల్గొన్న మహిళలు

సోమందేపల్లి: మండల కేంద్రంలోని అక్కమ్మ కొండ వద్ద నిర్మించిన అయ్యప్పస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట వైభవంగా జరిగింది. గురువారం ఉదయం నుంచి హోమాలు, ప్రాణ ప్రతిష్ట, తదితర పూజ కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు అజంతా, శ్రీకాంత్, ఈశ్వర్, చిన్న, శ్రీనివాసులు, మర్రెప్ప తదితరులు పాల్గొన్నారు.

ముదిరెడ్డిపల్లిలో..



ప్రతిష్టించిన అయ్యప్పస్వామి విగ్రహం

హిందూపురం: హిందూపురం ముదిరెడ్డిపల్లిలో పునర్నిర్మాణం చేపట్టిన అయ్యప్పస్వామి ఆలయంలో గురువారం అయ్యప్పస్వామి విగ్రహ ప్రతిష్ట శాస్త్రోక్తంగా నిర్వహించారు కార్యక్రమంలో గురుస్వాములు ఆంజినేయులు, పల్లాలక్ష్మికుమార్, మంజునాథ్, చంద్రమోహన్ ముదిరెడ్డిపల్లి ప్రజలు పాల్గొన్నారు.

ఎట్టకేలకు గండి పూడ్చారు..



ఇసుక బస్తాలు వేసి గండిని పూడ్చిన దృశ్యం

పావగడ: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తాలూకాలోని ముగదాళబెట్ట గ్రామానికి చెందిన హొసకెరె (కొత్త చెరువు) చెరువు నిండిపోయింది. అకస్మాత్తుగా చెరువుకు గండి పడటంతో రెండు అడుగుల నీరు దిగువ ప్రాంతాలకు ప్రవహించింది. చెరువు గండి పూడ్చాలని పలువురు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక తహసీల్దార్ వరదరాజు తదితర జెడ్పీ, పీడబ్ల్యూడీ ఇంజినీర్లు స్పందించారు. గ్రామస్తుల సహకారంతో రెండు రోజులు శ్రమించి ఇసుక సంచులతో గండి పడిన ప్రదేశాన్ని పూడ్చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వరదరాజు మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో చెరువు సమగ్ర అభివృద్ధికి పాటు పడతామన్నారు. చెరువు గండి పూడ్చడానికి రేయింబవళ్లు కష్టపడిన అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ ఈఈ హనుమంతరాయప్ప, ఈఈ జానకీ రాం, జెడ్పీ ఏఈఈ సురేశ్, పీడీఓ మంజునాథ్ తదితర గ్రామ పంచాయతీ సభ్యులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రమాదం.. కాజ్‌వేపై ప్రయాణం

- పట్టించుకోని అధికారులు
- భయాందోళన చెందుతున్న వాహనదారులు



బ్రిడ్జిపై తేలిన ఇనుప చువ్వలు

రొద్దం: మండల పరిధిలోని పెద్దమంతూరు పెన్నానదిపై ఏళ్ల క్రితం నిర్మించిన కాజ్‌వే శిథిలావస్థకు చేరింది. కాజ్‌వేపై ఇనుపకడ్డీలు బయటపడ్డాయి. కాజ్‌వేపై ప్రయాణం ప్రమాదకరంగా ఉండడంతో మండల ప్రజలు, వాహనదారులు భయాందోళన చెందుతున్నారు.

పెనుకొండ–మడకశిర నియోజకవర్గాలను కలిపే కాజ్‌వే మొత్తం కంకర తేలింది. ఇనుప చువ్వలు బయటకు వచ్చాయి. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రధాన రహదారి పెన్నానదిపై నిర్మించిన కాజ్‌వే కావడంతో ఆర్టీసీ డ్రైవర్లు, వాహన డ్రైవర్లు, ద్విచక్ర వాహనాల చోదకులు భయాందోళన చెందుతున్నారు. బ్రిడ్జిపై పెద్ద గుంతలు ఏర్పడి, ఇనుప కట్టీలు తేలడంతో రోజూ వాహనాలు టైర్లు పంక్చర్లు అవుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరమ్మతులు చేయించడానికి, కాజ్‌వే నిర్మించడానికి అధికారులు పట్టించుకోవడం లేదు. కాజ్‌వేపై పెద్ద గుంతులు ఏర్పడడంతో ఇప్పకే అనేక మంది ద్విచక్ర వాహనదారులు ప్రదాలకు గురయ్యారు. బిడ్జికి పక్కన రక్షణ గోడకూడా లేకపోడంతో వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. ఎత్తు కూడా తక్కుగా ఉంది. పెన్నానది ఉధృతంగా ప్రవహిస్తే నెలల తరబడి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని ప్రయాణికులు, స్థానక గ్రామాల ప్రజలు అంటున్నారు. నిత్యం ప్రయాణకులతో రాకపోకలు సాగిస్తున్న ప్రధాన రహదారిపై ఏళ్ల క్రితం నిర్మించిన కాజ్‌వేకు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

నరక యాతన



పెన్నానదిపై నిర్మించిన బ్రిడ్జిపై కంకర తేలింది. ఇనుప కడ్డీలు బయటకు వచ్చాయి. దీంతో వాహన డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మా గ్రామం నుంచి వంద మంది విద్యార్థులు ఈ కాజ్‌వేపైనే నిత్యం పెద్దమంతూరు పాఠశాలకు వెళ్లాల్సి ఉంటుంది. పాఠశాలకు సైకిళ్లలో వెళ్లాలన్నా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించాలి.

– రంగప్ప, రొప్పాల

పెన్నా ఉధృతంగా ప్రవహిస్తే ఇబ్బంది



అప్పట్లో పెన్నానదిపై నిర్మాణం చేపట్టిన కాజ్‌వే బ్రిడ్జి ఎత్తులో నిర్మించక పోవడంతో పెన్నానది ఉధృతంగా ప్రవహిస్తే రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయి. ప్రవాహం తగ్గే వరకూ రైతులు పొలాలవద్దకు వెళ్లడానికి కూడా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. బిడ్జి శిథిలావస్థకు చేరడంతో వాహనాలు రాకపోకలకు ఇబ్బందిగా మారింది. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కారం చేయాలి.

– నల్లప్ప, పెద్దమంతూరు

బాధిత కుటుంబాలకు పరామర్శ



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ మంత్రి శంకరనారాయణ

పెనుకొండ రూరల్: నాగళూరు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ సర్పంచ్ సునందమ్మ భర్త గోపాలప్ప మృతి చెందాడు. మాజీ మంత్రి శంకరనారాయణ, నాయకులు ఆస్పత్రికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్యపడొద్దు.. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్లు శ్రీ కాంత్ రెడ్డి, నాగళూరు బాబు తదితరులు పాల్గొన్నారు.

16న కలెక్టరేట్ ఎదుట ధర్నా

హిందూపురం టౌన్: మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా మార్చాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16న జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టనున్నట్లు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు శోభారాణి, లావణ్య తెలిపారు. ఈ మేరకు గురువారం ఐసీడీఎస్ కార్యాలయంలో డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. మినీ వర్కర్లకు సెలవులు ఇవ్వాలని, ఖాళీ పోస్టుల్లో ప్రమోషన్లు, మెయిన్ వర్కర్లతో సమానంగా వేతనాలు, 42 రోజుల సమ్మె మినిట్స్ కాపీ అమలు చేయాలని తదితర డిమాండ్లతో ధర్నా చేస్తామన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. యూనియన్ కోశాధికారి శిరీష, సీఐటీయూ నాయకులు రాము, సభ్యులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి



ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో వక్తలు

హిందూపురం టౌన్: జీవన విధానంలో చిన్న చిన్న మార్పులు చేసుకుని ప్రతిఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని వక్తలు సూచించారు. గురువారం స్థానికంగా ఓ ఫంక్షన్ హాలులో భారత ప్రభుత్వ జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న హైదరాబాద్‌లోని కేంద్రీయ భూగర్భ జలమండలి దక్షిణ క్షేత్రం ఆధ్వర్యంలో ప్రజలకు కాలుష్య రహిత వాతావరణం, వాతావరణ సమతుల్యత, నాణ్యమైన జీవనంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా లేపాక్షి ఎంపీడీఓ నరసింహమూర్తి, కేంద్ర భూగర్భ జలమండలి దక్షిణప్రాంత నిర్దేశకుడు కృష్ణమూర్తి, ఇరిగేషన్ డీఈ యోగానంద్, కేంద్ర భూగర్భ జల మండలి అధికారి సుధీర్ కుమార్, శాస్త్రవేత్త రాజా బాబు హాజరై మాట్లాడారు. బోరు బావుల్లో పిల్లలు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీటి సంరక్షణ విధానాలను వివరించి, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు భూగర్భ జలాలు, వాటి పరిరక్షణపై ఛాయా చిత్ర ప్రదర్శన, చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జలమండలి అధికారులు ఓబులేసు, కృష్ణారెడ్డి, విఠల్, అధర్వకుమార్, శరత్, ఆర్‌డబ్ల్యూస్ నుంచి ఏఈ దివ్య, వేణు, శేఖర్‌శర్మ, చక్రపాణి, మంజు, స్వరూప్ కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కోగిర జైసీతారామ్ శత జయంతి



కవిని సన్మానిస్తున్న దృశ్యం

రొద్దం: మండలంలోని కోగిర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జైసీతారాం సేవా ట్రస్ట్ అధ్యక్షుడు కోగిర జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో కవికాకి బిరుదు పొందిన జైసీతారామ్ శత జయంతి వేడుకలు గురువారం నిర్వహించారు. ప్రజాకవి, ఏలూరి యంగన్న అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిథులను జైసీతారామ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మానించారు. విద్యార్థుల సాస్కృతిక కార్యక్రమాల అనంతరం బహుమతులు అందించారు. కార్యక్రమంలో సత్యసాయి జిల్లా సరచతల సంఘం అధ్యక్షుడు జాబిలి చాంద్‌బాషా, కోనాపురం ఈశ్వరయ్య, పెనుకొండ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, ప్రముఖ కథా రచయిత సడ్లపల్లి చిదంరంరెడ్డి, పట్టు శాఖ నాగార్జునరెడ్డి, సామితీ స్రవంతి హరి, హెచ్‌ఎం నారాయణరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు కార్తీక దీపోత్సవం

అమరాపురం: మండల కేంద్రంలోని శనేశ్వర స్వామి, ఈశ్వరాలయం, కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయాల ఆవరణలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం సాయంత్రం కార్తీక దీపోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై, దీపాలు వెలిగించాలని సూచించారు.

సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

మడకశిరరూరల్/అగళి/అమరాపురం/లేపాక్షి: మడకశిర మండల పరిధిలోని ఆర్.అనంతపురం గ్రామ సచివాలయంలో గురువారం భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామసభ నిర్వహించారు. భూ సమస్యలున్న రైతులు సమస్యలను వివరిస్తూ అర్జీలు అందజేశారు. డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీనరసింహ , సర్పంచ్ అంజినమ్మ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే అగళి మండలంలోని ఇనగలూరులో గ్రామసభ నిర్వహించారు. తహసీల్దార్ సుబ్బారావ, ఆర్‌ఐ చంద్రశేఖర్ రావు, వీఆర్‌ఓ దొడే గౌడ్ర, సర్వేయర్లు పాల్గొన్నారు. అమరాపురం మండలంలోని హలుకూరు గ్రామ సచివాలయంలో గురువారం తహసీల్దార్ మారుతి ప్రకాష్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. సర్పంచు హనుమక్క, అధికారులు పాల్గొన్నారు. లేపాక్షిమండలంలోని కంచిసముద్రంలో తహసీల్దార్ సౌజన్యలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు.

క్యాటరింగ్ హోటల్‌లో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీ



తనిఖీల్లో పాల్గొన్న ఫుడ్ సేఫ్టీ అధికారులు

పెనుకొండ: పట్టణంలోని 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న దానాస్ ఫుడ్ క్యాటరింగ్ హోటల్‌లో ఆహార పదార్థాలు, వస్తువులను జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తస్లీమా, సిబ్బంది గురువారం తనిఖీ చేశారు. దానాస్ ఫుడ్ క్యాటరింగ్ నుంచి కియా అనుబంధ కంపెనీలకు టిఫిన్, భోజనం సరఫరా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో క్యాటరింగ్‌లో ఉన్న ఆయిల్, మసాలా ప్యాకెట్లు, తదితర వస్తువులను ల్యాబ్‌లో పరీక్ష నిమిత్తం తీసుకువెళ్లారు. తనిఖీల్లో సిబ్బంది శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై నిఘా ఉంచండి



మాట్లాడుతున్న డీఎస్పీ వెంకటేశ్వర్లు

పెనుకొండ: సైబర్ నేరాలపై విద్యార్థులు నిఘా ఉంచాలని, ప్రజలను సైతం చైతన్య పరిచి వారు మోసపోకుండా అవగాహన కల్పించాలని డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. డీఎస్పీ మాట్లాడుతూ చిన్న పిల్లలు, మహిళలపై జరిగే నేరాలు, సైబర్ క్రైం, గంజాయి దాని వల్ల కలిగే నష్టాలు, రోడ్డు సేఫ్టీ, డయల్ 100 తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సీఐ రాఘవన్, ఎస్‌ఐ. వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సుదర్శన్ అధ్యాపకులు పాల్గొన్నారు.

వృద్ధురాలి అదృశ్యం



మల్లమ్మ (ఫైల్)

రొళ్ల: మండల పరిధిలోని వన్నారనపల్లి గ్రామానికి చెందిన దాసప్ప భార్య మల్లమ్మ అనే వృద్ధురాలు రెండు రోజుల క్రితం అదృశ్యమైనట్లు ఆమె మనవడు నరసింహమూర్తి తెలిపాడు. మంగళవారం మధ్యాహ్నం వరకూ ఇంట్లోనే ఉన్న మల్లమ్మ ఉన్నఫళంగా ఎటో వెళ్లిపోయిందన్నారు. చుట్టు పక్కల గ్రామాలు, బంధువుల ఇళ్లతో పాటు తెలిసిన వారి ఇళ్లల్లో వెతికినా ఆచూకీ లభ్యం కాలేదన్నారు. ఆచూకీ తెలిసిన వారు 74839 08660 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

అసంక్రమిత వ్యాధుల నిర్ధారణపై సర్వే

సోమందేపల్లి: అసంక్రమిత వ్యాధులైన కేన్సర్, మధుమేహం, అధిక రక్త పోటును గుర్తించడానికి ఇంటింటా సర్వే చేయాలని జిల్లా గణంకాల అధికారి కళాధర్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని మాగే చెరువు, గుడిపల్లితో పాటు పలు గ్రామాల్లో వ్యాధులను గుర్తించేందుకు స్క్రీనింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాదికారి హరికుమార్, హెల్త్ సూపర్ వైజర్లు రవీంద్ర, రత్నమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం



హిందూపురంలోని ప్రేమసదన్‌లో విద్యార్థులతో కలసి బాలలదినోత్సవం నిర్వహిస్తున్న ఏడీజే శైలజ



అమరాపురంలో నృత్య ప్రదర్శన ఇస్తున్న విద్యార్థులు



పెనుకొండలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేస్తున్న గ్రంథాలయాధికారి, విద్యార్థులు



హిందూపురం బాలయేసు పాఠశాలలో ప్రసంగిస్తున్న ఇన్‌చార్జ్ మున్సిపల్ చైర్మన్ బలరామిరెడ్డి

సాక్షి నెట్‌వర్క్: హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లోని అన్ని విద్యాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రంథాలయాల్లో బాలల దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయంతి సందర్భంగా జవహర్‌లాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆటల పోటీలు, వ్యాస రచన, వకృత్వ, క్రీడలు తదితర అంశాల్లో పోటీలు నిర్వహించి విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. స్వీట్లు పంచి పెట్టారు. పిల్లలు చాచా నెహ్రూపై పాటలు పాడి అలరించారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లోని అన్ని గ్రంథాలయాల్లో గురువారం గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారులు మాట్లాడుతూ లైబ్రరీల్లో అనేక రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయన్నారు. విద్యార్థులతో మహిళలు, ఉద్యోగులు, క్రీడాకారులు, అన్ని వర్గాల ప్రజలు పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్ వాడకం తగ్గించి పుస్తకాలు చదివి విజ్ఞానం పెంచు కోవాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'వ్యాయామంతో మధుమేహాన్ని అరికట్టవచ్చు'



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్

పావగడ: ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు చేయించుకుని మధుమేహం, రక్తపోటును అరికట్టాలి. వ్యాధుల నివారణకు సంబంధిత వైద్యుల సలహాల మేరకు చికిత్స చేయించుకోవాలని ఎమ్మెల్యే హెచ్‌వీ వెంకటేశ్ సూచించారు. గురువారం పట్టణంలోని ఆస్పత్రిలో విశ్వ మధుమేహ నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వాసుపత్రి పాలనా వైద్యాధికారి డాక్టర్ ఏఎస్ఎల్ బాబు మాట్లాడుతూ.. మితాహార సేవనం, వ్యాయామంతో మధుమేహ వ్యాధిని అరికట్టవచ్చన్నారు. మాజీ మంత్రి వెంకటరమణప్ప, మున్సిపల్ చైర్మన్ రాజేశ్, టీహెచ్‌ఓ డాక్టర్ కిరణ్ కుమార్, ఎన్‌డీసీ వైద్యురాలు శంరీన్ బాను, సిబ్బంది గొళ్లల్లప్ప, చంద్రకళ, ఎండీ ఖాసీం, ఓంకార్, లలితమ్మ, తదితర ఆస్పత్రి ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల జాబితా ప్రదర్శన

రొళ్ల: మండలంలోని కాకి, హనిసేకుంట, ఎం.రాయాపురం, కె.బ్యాడిగెరతో పాటు రొళ్ల చెరువు సాగు నీటి సంఘం ఎన్నికలు ఈనెల 23వ తేదీన నిర్వహించేందుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు ఇన్‌చార్జ్ తహసీల్దార్ షేక్షావలి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా పంచాయతీ కేంద్రాల ఆవరణలో రైతుల ఓటరు జాబితాను నోటీస్ బోర్డులో పొందుపరిచామన్నారు. ఐదు చెరువు ఆయకట్టు కింద మొత్తం 749 మంది ఓటర్లు ఉన్నారన్నారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే తహసీల్దార్ కార్యాలయంలో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ విషయాన్ని రైతులు గమనించాలని కోరారు.

మండలానికి చేరిన వేరుశనగ



అమరాపురంలో వేరుశనగ బస్తాలను దింపుతున్న దృశ్యం

అమరాపురం: రబీ సీజన్‌లో బోరు బావుల కింద సాగు చేసేందుకు విత్తన వేరుశనగ కాయలు సరఫరా చేస్తామని మండల వ్యవసాయాధికారి మంజునాథ తెలిపారు. గురువారం వేరుశనగ బస్తాలు మండల కేంద్రానికి చేరినట్లు వెల్లడించారు. ఆయా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో 76 బస్తాల చొప్పున వేరుశనగ బస్తాలను నిల్వ చేసినట్లు పేర్కొన్నారు. మొత్తం మండలానికి 350 క్వింటాళ్ల వేరుశనగ విత్తనకాయ వచ్చినట్లు తెలిపారు. ఒక బస్తా ధర రూ.2,880, కాగా 40 శాతం సబ్సిడీ పోను రూ.1,152 చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఒక రైతుకు గరిష్ఠంగా 3 బస్తాలు ఇస్తామన్నారు. అవసరమున్న రైతులు రైతు సేవా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

సబ్సిడీ వేరుశనగకు రిజిస్ట్రేషన్ చేసుకోండి

గుడిబండ: రబి సీజన్‌లో వేరుశనగ సాగు చేసే రైతులకు సబ్సిడీపై వేరుశనగ విత్తనం కోసం రైతు సేవా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వీరనరేష్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, రైతు పొలంలో ఉన్న బోరుబావి, గొట్టపుబావికి సంబంధించిన కరెంటు బిల్లును తీసుకొచ్చి ఆయా రైతు సేవా కేంద్రాలలో నమోదు చేయించుకోవాలన్నారు.

అభివృద్ధి ప్రణాళిక తయారీపై శిక్షణ

అమరాపురం: మండలంలోని గ్రామాల్లో 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీ అంశంపై గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సర్పంచులు, ఎంపీటీసీలు జెడ్పీటీసీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈఓఆర్డీ నాగముని, ఏఓ విశ్వేశ్వరాద్య, నాగముని మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పొగాకు ప్రాణాంతకం

పావగడ: పొగాకు సేవనం క్యాన్సర్ తదితర ప్రాణాంతక వ్యాధులకు కారణమని స్థానిక ప్రభుత్వ పీయూ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణప్ప తెలిపారు. గురువారం ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో పొగాకు వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమ నిర్వహణాధికారి బొమ్మణ్ణ, అధ్యాపకులు సౌభాగ్య, రఘువీరప్ప, శాంతరాజు, సుమతి, పుష్పలత తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్ట్

అగళి: ఆలూడి గ్రామ పోలిమేరలోని పేకాట స్థావరంపై గురువారం పోలీసులు డాడి చేశారు. నలుగురు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.2,340 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వీరేష్ తెలిపారు.

నాగమ్మ ఆచూకీ తెలపాలి

పావగడ: స్థానిక మున్సిపల్ పారిశుధ్య కార్మికురాలు నాగమ్మ (32) నెల రోజుల నుంచి కనిపించడం లేదని, ఆమె ఆచూకీ కనుక్కోవాలని అంగన్‌వాడీ కార్యకర్తల సంఘం అధ్యక్షురాలు సుశీలమ్మ గురువారం తహసీల్దార్ వరదరాజుకు ఫిర్యాదు చేశారు. పోలీసులతో మాట్లాడి.. నాగమ్మ ఆచూకీ కనుక్కొనేందుకు చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హామీ ఇచ్చారు.

పండ్ల మొక్కలు నాటించాలి

రొళ్ల: ఉపాధిహామీ పథకం ద్వారా డ్రైల్యాండ్ హార్టికల్చర్ కింద విరివిగా పండ్ల మొక్కలు నాటించాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రామరావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉపాధి సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ఎంపీడీఓ మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో వాణిజ్య పంటల సాగుకు ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న తరుణంలో పండ్ల మొక్కలు నాటుకోవాలన్నారు. అదేవిధంగా అన్ని పంచాయతీల్లో రైతులకు ఉపయోగపడే పనులు చేయించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఓ ఓబుళప్ప, జేఈ మారేగౌడ, టీఏలు, ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

జవాను ఖాతాలో రూ.6.79 లక్షలు మాయం

పెనుకొండ రూరల్: మండలంలోని శెట్టిపల్లికి చెందిన సీఆర్‌పీఎఫ్ జవాను శ్రీరాంనాయక్ బ్యాంకు ఖాతా నుంచి రూ.6.79లక్షలు మాయమైనట్లు బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేశాడు. గత నెల 30న తన ఖాతాలోని నగదును సైబర్ నేరగాళ్లు మాయం చేసినట్లు బాధితుడు తెలిపాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.